

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 22 ఏప్రిల్ 2025 పేజీలు 8

### భూ భారతి చట్టం వల్ల రైతులకు
# పేదలకు ఎంతో మేలు కలుగుతుంది
### - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల మేజర్‌న్యూస్:** భూ భారతి చట్టం రైతులకు చుట్టంలా సకల సమస్యలకు పరిష్కార వేదికగా ఉంటుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆలంపూర్ లోని బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో అలంపూర్ శాసన సభ్యులు విజయుడు,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పలువురి అనుమానాలు,సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లిమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. రైతుల పక్షపాతిగా,వారి సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్య మంత్రి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బందులు అనుభవించారని, కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని, అధికారులు కూడా నిస్సహాలుగా ఉండి పోయారని అన్నారు. ఈ దుస్థితిని మారుస్తూ, పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు భూభారతి చట్టాన్ని ప్రారంభించామన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రతి వారం కలెక్టర్,తహసీల్దార్ సహా సంబంధిత అధికారులతో స మీక్షలు జరిపి భూ సమస్య లపరి ష్కారంపై స్వయంగా పర్యవేక్షణ



మిగతా 2లో

### భూభారతితో రైతుల
# సమస్యలు తొలగిపోతాయి
### - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
### - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వము ధరణిలోని లోపాలను సవరిస్తూ అంబేద్కర్ జయంతి రోజు ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన భూభారతితో రైతుల భూ సమస్య లకు శాశ్వత పరిష్కా రం దొరుకుతుందని మహ బూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేం ద్ర బోయి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూ దన్ రెడ్డిలు సంయు క్తంగా పేర్కొన్నారు.





సోమవారం అడ్డాకుల మండల కేంద్రంలోని సంత బజారులో ప్రజా పాలన- ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగులో ఉన్నా రికార్డులో పేరు నమోదు కాలేదని, ఆర్సీలు ఉన్న ఇనాం భూములు రికార్డులకు ఎక్కలేదని, సాదా బైనామాలు భూమి హక్కుల రికార్డులో నమోదు కాలేదని తదితర సమస్యలతో జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల ఖాతాదారులు నిత్యం ఏదో ఒక సమస్యను ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తారని అన్నారు. భూభారతి కొత్త చట్టంతో చాలా సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, ల్యాండ్ ట్రిబ్యునల్ దగ్గర పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్వేయర్ల కొరత తీరనుందని తద్వారా త్వరలో మనుషులకు ఆధార్ నెంబర్ ఉన్న విధంగానే ప్రతి రైతు భూమికి భూధాన్ నెంబర్ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా భూ సమస్యల కోసం రైతులకు ఉచిత న్యాయ సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా లోపాలతో కూడుకున్న ధరణిని రద్దు చేశామని అన్నారు. ధరణి చట్టానికి ఎటువంటి రూల్స్ ప్రొసీజర్స్ లేవని దాంతో కొంతమంది ప్రభుత్వ భూములను కొల్లగొట్టి సామాన్య ప్రజలను ఇబ్బందులు గురి చేశారని అన్నారు. భూభారతి చట్టంపై అవగాహన పెంచడానికి లోపాలు సరి చేసుకోవడానికి అన్ని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్లతో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించినా కూడా

మిగతా 2లో

# త్వరలోనే అక్రిడేషన్ కార్డులు
### - జర్నలిస్టుల సంక్షేమం విషయంలో తగ్గేది లేదు
### - ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు త్వరలోనే జారీ చేయడం జరుగుతుందని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి మరియు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డితో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జర్నలిస్టులు స్థానిక సమస్యలతో పాటు పలు అంశాలను ప్రెస్ అకాడమీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో వెనకడుగు వేసేదిలేదని %ఖఔజీ (×జీఖ%) పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసారు జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులుజారీ జాప్యం విషయంలో మాట్లాడుతూ త్వరలోనే కొత్త కార్డ్ లు జారీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అంశంపై ప్రభుత్వంతో చర్చించామని ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్ని అడ్డంకులు ఎదురొచ్చినా పోరాడి సాధించుకుం టామని ఈ సందర్భంగా జర్నలిస్టులకు తెలిపారు.



మిగతా 2లో

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం
### - కన్నీరు కార్చిన రైతు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో కేంద్రం లోకి మార్కెట్ యార్డ్ సోమవారం వివిధ గ్రామాల నుండి పంట దిగుబడులను అమ్ముకుపో యేందుకు వచ్చిన రైతులను అకాల వర్షం ఇబ్బందుల పాలుచేసింది. నారాయణపేట వ్యవసాయ మార్కెట్ ఆవరణలో అమ్మకానికి పోసిన ధాన్యం కుప్పలు అకాల వర్షంతో తడిసిపోయాయి. వివిధ ప్రాంతాల నుంచి ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతులు వర్షం వచ్చిన సమయంలో ధాన్యం కుప్పలపై ప్లాస్టిక్ కవర్లు కప్పినా యార్డు ఆవరణంతా సిమెంట్ నిర్మాణం ఉండడంతో వర్షం వచ్చిన వెంటనే వరద నీళ్లు రాసులు కిందకు పోయాయి. షెడ్లలో ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన దిగుబడులను తరలించడంలో ఆలస్యం చోటు చేసుకోవడం కారణంగా కూడా షెడ్లలో స్థలం సరిపడక ఆరుబయట పోయాల్సి వస్తుందని రైతులు తెలిపారు.



వ్యాపారులు తడిసిన ధాన్యానికి తక్కువ ధరలు కేటాయిస్తారని , దీంతో తాము తీవ్రంగా నష్టపోతా మని వారు ఆవేదన వ్యక్తం చేశారు . తడిసిన ధాన్యానికి కూడా మంచి ధరలు కేటాయించి తమకు న్యాయం చేయాలని కోరారు.



## సమస్యలు తొలగిపోతాయి

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అడ్డాకుల మండలంలోని 3845 మంది రైతులకు రూ. 32.83 కోట్లతో రెండు లక్షల రుణమాఫీ చేసిందని, 29 మందికి ఒక్క కోటి 45 లక్షలు రైతు బీమా ఇచ్చిందని సన్నవడ్లకు మద్దతు ధరతో పాటు 774 మంది రైతులకు రెండు కోట్ల 17 లక్షలు జమ చేశామని అన్నారు. అకాల వర్షాలకు తడిసిన వడ్లను కొనడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆయన అన్నారు. త్వరలో రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, ఆర్డీవో నవీన్, తహసీల్దార్ శేఖర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండా జగదీష్, మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, డీసీసీ కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, మదనాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## రంపం బ్లేడుతో భర్త గొంతు పై కోసి గాయపరిచిన భార్య

**లింగాల, మేజర్ న్యూస్:** కట్టుకున్న భార్య రంపం బ్లేడుతో తన భర్త గొంతు పై కోసి గాయపరిచిన కర్కశమైన సంఘటన మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. సోమవారం కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అవుసలి కుంట గ్రామంలో కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్న గుండూరు కురుమయ్య(45) ఈనెల 19 తేదీన తన ఇంటి ముందు నిద్రపోయాడు. అదేరోజు అందాజా 11 గంటల సమయంలో భార్య చెన్నమ్మ ఇంటి బయట పడుకున్నా తన భర్త కురుమయ్యతో కుటుంబ విషయంలో గొడవపడి క్షణికమైన ఆవేశంతో రంపం బ్లేడు తో భర్త గొంతు పై కోయగా రక్తస్రావం అయింది. కుర్మయ్య గాయపు నొప్పితో గట్టిగా కేకలు వేయగా ఇంటి పక్కనే ఉన్న తన అన్న వదినలు వెంకటయ్య ,లక్ష్మి లు హుటాహుటిన వెళ్లి ఆమెను పక్కకు నెట్టి చుట్టూ పక్కల వారితో కలిసి 108 అంబులెన్స్ లో బాధితుడు కురుమయను లింగాల ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్ సలహా మేరకు అదే రోజు నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ అతను చికిత్స పొందుతున్నాడు. బాధితుడి అన్న వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడిని రిమాండ్ కు తరలింపు



**మద్దూరు మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ తండ్రి నారాయణ వయస్సు 24 సంవత్సరాలు అనే వ్యక్తి ప్రేమ పేరుతో ఒ బాలిక 17 సంవత్సరాలు ను మోసగించి బలాత్కారం చేసిడనీ, తేదీ 10.04.2025 నాడు బాధితురాలు కంప్యూటర్ క్లాస్ గురించి మద్దూర్‌కు రాగా నిందితుడు తన మోటార్ సైకిల్ పై మద్దూర్ కు వచ్చి తన మోటార్ సైకిల్ పై హైదరాబాద్కు తీసుకొని వెళ్ళిడనీ అక్కడే ఒక కిరాయి రూమ్ లో ఉండి అక్కడ కూడా ఆమెను శారీరకంగా అనుభవించి మరుసటి రోజు బాధితురాలిని మద్దూర్ బస్టాండ్ నందు వదిలిపెట్టి వెళ్లిపోయినాడు, బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి పరారీలో ఉన్న నిందితుడిని ఈరోజు మద్దూరు నందు పట్టుకొని కోస్గి న్యాయస్థానం నందు ప్రవేశపెట్టగా గౌరవ మెజిస్ట్రేట్ అతడికి 14 రోజులు రిమాండ్ విధించనైనది, నిందితుడిని మహబూబ్నగర్ సబ్ జైలుకు తరలించమనీ కోస్గి సీఐ సైదులు తెలిపారు.

## ఇంట్లో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన బోయ మండ్ల రాములు(35) ఇంట్లో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు మృతుడు రాములు మేస్త్రి పని చేసుకుంటూ జీవన కొనసాగించేవాడని భార్య భర్తల మధ్య గొడవలతో భార్య తల్లిగారి ఇంటి దగ్గర ఉండేదని తరచుగా వెళ్లి వచ్చేవాడని మనస్థాపనతో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ తెలిపారు మృతుడికి ముగ్గురు సంతానం అని తెలిపారు

## త్వరలోనే అక్రిడేషన్ కార్డులు

(మొదటిపేజీ తరువాయి)



ఎట్టి పరిస్థితుల్లోనూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పలుస విజయ్ కుమార్, సాయిలుసాగర్, యాదగిరి, కొండ కింది మాధవరెడ్డి ,మోహన్, ధర్వేష్ ,రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధరకు వరి ధాన్యం కొనుగోలు

### - అచ్చంపేట మార్కెట్ కమిటి చైర్పర్సన్ అంతటి రజిత మల్లేష్



**లింగాల,మేజర్ న్యూస్:** రైతులు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నదని, రైతులకున్ని విధాలుగా అండగా నిలుస్తున్నదని అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతటి రజిత మల్లేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన లింగాలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలే ముఖ్యమైన భావించి ఆర్థిక భారం ఎంతైనా భరిస్తూ రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దక్కిందని అన్నారు. స్వయానా రైతు అయినా సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయడంతోపాటు సన్నాలకు 500 బోనస్ ఇచ్చారన్నారు.రైతులు ఎక్కడికి పోనవసరం లేకుండా రైతుల ఇబ్బందులను తొలగిస్తూ వారికి చేరువలో అంబటిపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో లింగాల, అంబటిపల్లి,అవుసలికుంట, జిలుగుపల్లి,శాయిన్ పేట, సురాపూర్,కొత్తకుంటపల్లి,కోమటికుంట 8 గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ. 2320,సాధారణ రకానికి రూ.2300 లకు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. సన్నాలకు 500 రూపాయలు బోనస్ గా అదనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి ఎండబెట్టాలని సుమారు ఒక కిలో వరి ధాన్యం శాంపిల్ను కొనుగోలు కేంద్రం వద్ద చూయించి టోకెన్ పొందాలని సూచించారు.టోకెన్ లో చూపించిన తేదీన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం తీసుకొని రావాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో అచ్చంపేట మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు వెంకటగిరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, లక్ష్మణ్, రాజు, కుర్వ శ్రీశైలం మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా,నందిని తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో హెడ్‌మాస్టర్ దుర్మరణం

### - నెలాఖరులో పదవీ విరమణ...అంతలోనే అనంతలోకాలకు..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై సోమవారం. జరిగిన రోడ్డు ప్రమాదంలో పాపిశెట్టి శ్రీనివాసులు దుర్మరణం చెందారు. తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న పాపిశెట్టి శ్రీనివాసులు హైదరాబాద్ నుంచి తెలకపల్లికి కారులో పాఠశాలకు వస్తుండగా వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ సమీపంలో పెట్రోల్ బంకు వద్ద హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు కల్వర్టును ఢీ కొట్టాడు. దీంతో తీవ్ర గాయాలపాలైన ఆయనను కల్వకుర్తి ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. హైదరాబాద్‌లో బీటెక్ సెకండియర్ చదువుతున్న కూతురు, భార్య కమలతో కలిసి మన్నెగూడలో అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. ప్రతి శనివారం విధులు ముగించుకుని సోమవారం ఉదయం తిరిగి పాఠశాలకు హాజరు అయ్యేవాడని బంధువులు తెలిపారు.కాగా హెడ్‌మాస్టర్ మృతి విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ డీఈవో రమేష్ కుమార్, పలువురు ఉపాధ్యాయులు ఘటన స్థలానికి తరలివచ్చారు. శ్రీనివాసులు మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని నివాళి అర్పించారు. 17 ముగిసిన వీడ్కోలు సమావేశం ఈనెల 30 న శ్రీనివాసులు పదవి విరమణ వేసవి సెలవులలో రావడంతో ఈనెల 17వ తేదీన పాఠశాల ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆధ్వర్యంలో వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాసులు కుటుంబ సభ్యుల నడుమ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. అంతలోని తిరిగిరాని లోకాలకు వెళ్లిన శ్రీనివాసులు కుటుంబ సభ్యులు విద్యార్థుల బాధ వర్ణనాతీతమైంది.

## పేటలో గాలి వాన భీభత్సం





**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా గాలి వానా ఉరుములు మెరుపులతో భీభత్సం సృష్టించి.15 నిమిషాల పాటు ఉరుములు మెరుపులు గాలి వాన రావడంతో అనేక చెట్లు విరిగి పడ్డాయి, హైద్రాబాద్ రోడ్డులో బటర్ ఫ్లై లైట్ల స్థంబాలు నేలకూలాయి.దాంతో కొద్ది సేపు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.కాగా కోతకు వచ్చిన వరి చెలు రాలిపడ్డాయి.దాంతో రైతులు నష్టపోయారు. సింగర్ బెస్ కాలనీ లో కురువ హనుమంతు ఇంటి ముందు ప్రహరి గోడలు ఏపుగా పెరిగిన భారీ పెద్ద వేప చెట్టు వేర్లతో విరిగి ప్రహరి గోడ పై పక్క ఇంటి పైన పడిపోయింది. ఆ సమయంలో బయట మనుషులు వాహనాలు ఎవరు అక్కడ లేకపోవడంతో పెద్ద ప్రాణాపాయం తప్పిపోయిందని స్థానికులు తెలియజేశారు.



## పేదలకు ఎంతో మేలు కలుగుతుంది

(మొదటిపేజీ తరువాయి)

చేస్తానని ఎంపీ తెలిపారు. గత ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేశారని, వారు చేసిన భాకీలకు అసలు,వడ్డీలు కడుతూనే. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు.రైతులు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసా ఇస్తున్నామని, సన్నాలకు రూ. 500 బోనస్,ఇందిరమ్మ ఇండ్లు,రూ. 500 సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,40 శాతం మెస్ చార్జీలు పెంపు, సమీకృత గురుకుల పాఠశాలలు, రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం,పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు,ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు.ఈ విధంగా ప్రభుత్వం రైతుల, పేదల, మహిళల, యువత కోసమే కట్టుబడి పనిచేస్తోందని,ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భూమి వివాదాలను పరిష్కరించి, భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకేపుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతమవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు.భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకముందు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఆలంపూర్‌లో జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు భూ భారతి చట్టంపై అవగాహన పెంపొందించుకొని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ దొడ్డప్ప,అలంపూర్ తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్, రైతులు, పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** ఆదివారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి కిందపడ్డ మొక్కజొన్న, వరి పైరును మాజీ ఎంపీపీ శ్రీనివాసు గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులేందర్ రెడ్డి, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు నెల్లి కంటి మహేశ్వర్ రెడ్డి, రబి శేఖర్ రావు, మాజీ ఎంపీటీసీలు తీర్ణం బాలస్వామి, తిరుపతి రెడ్డిలతో కలిసి పరిశీలించి నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం పరిహారం చెల్లించి అదుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని అట్టుపల్లిలో అకాల వర్షానికి కల్లాలో అరబోసిన వరిధాన్యం పూర్తిగా తడవడంతో సోవ వారం పరిశీమించి ప్రభుత్వం దేవరతుగా కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. లటుపల్లి, మహదేవునిపేట, బిజినేపల్లి తదితర గ్రామాల్లో నెలకు ఒరిగిన వరి, మొక్కజొన్న పంటలను సందర్శించి రైతులకు మనోధైర్యం కల్పించి ప్రభుత్వం అదుకునేలా పోరాటం చేసా మని భరోసా కల్పించారు. మహదేవునిపేట గ్రామంలో కూలిన రెండు కోళ్ళపారాలను, మామిడి కాయలు రాలినతోట యజమానులను ప్రభుత్వం అదుకోవాలని డిమాండ్ చేశారు. వాటి మెట బీఆర్ఎస్ నాయకులు జంగం వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్, వెంకట్ రెడ్డి, రైతులు ఉన్నారు.

## చేతికి వచ్చిన పంట నేలమట్టం

**- ప్రభుత్వం అన్ని విధాల రైతులను ఆదుకుంటుంది**

**- మార్కెట్ ఛైర్మన్ పల్లెపాగు ప్రశాంత్**



**మదనాపురం మేజర్ న్యూస్:** నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది. గాలి వానలతో నష్టపోయిన పంటలను మామిడి తోటలను క్షేత్రస్థాయిలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశం మేరకు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పల్లె పాగు ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి కలిసి నష్టపోయిన దాదాపు 150 ఎకరాలను పంటపొలాలను సోమవారం కొన్నూరు, ద్వారక నగర్ గ్రామాలలో వ్యవసాయ అధికారులు ఎవో గాయిత్రీ, ఏఇవో అర్చనను వెంట తీసుకెళ్లి వ్యవసాయ పంట పొలాల పరిశీలించడం జరిగింది. ఆరుగాలం కష్టపడి పండించిన నష్టపోయిన పంటలను ప్రభుత్వ పరంగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని రైతులు ఎవరు ఆ ధైర్య పడద్దని తడిసిన ధాన్యాన్ని నేలకు రాలిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, కోన్నూరు మాజీ ఎంపిటిసి నారాయణరెడ్డి, రావుల కర్ణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యువజన సంఘం సభ్యులు కిరణ్, భాస్కర్, గోకరయ్య, వెంకట్రాంరెడ్డి, నాగన్న, శ్రీరాములు, తిరుపతయ్య, పాల్గొన్నారు.

## నేడు భూభారతి చట్టం అవగాహన సదస్సు

**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి ప్రవేశపెట్టిన సందర్భంగా భూభారతి చట్టం గురించి తెలుసుకోవడానికి మండల కేంద్రంలో అవగాహన సదస్సు ఉంటుంది కావున మండలాధి కారులు, రాజకీయ నాయకులు, రైతులు హాజరై విజయవంతం చేయాలని మండల తాసిల్దారు ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు.

## బారాస రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కోస్గి మేజర్ న్యూస్:** ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని బిఆర్ఎస్ మాజీ ఇంచార్జ్ శాసం రామకృష్ణ పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన నివాసంలోరజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు కోడంగల్ నియోజకవర్గం నుండి కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జనార్దన్ రెడ్డి, రుద్రప్ప, సాయిలు, మహేష్ గౌడ్, మోహన్ గౌడ్, హన్మంతు, పోషప్ప, నిరంజన్ రెడ్డి, తూం మాధవరెడ్డి, ఆశప్ప, చెన్నప్ప, శ్రీనివాస్, రుక్మప్ప, బాలయ్య, అంజిలయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను నిర్వహించండి - జాయింట్ కలెక్టర్ వినతి పత్రాలు అందజేసిన ముదిరాజ్ సంఘం నేతలు



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** సోమవారం ప్రజావాణిలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో ని చెరువుల మరియు కుంటలలో చేపల వేట మరియు విక్రయము పై ఆధార పడి జీవించు మత్స్యకారుల జీవనోపాధి కి మరియు చేపల పెంపకము మరియు మార్కెటింగ్ అంశాల పరిశ్కారమునకై మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కు ముదిరాజ్ మహాసభ ఆద్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి సమర్పి%శీ%చారు. ప్రస్తుతము ఉన్నది వేసవికాలము కావున చెరువులలో కుంటలలో ఉన్న జంగల్ కటింగ్ పనులు పూర్తి చేసి వర్షాకాలము లో ఎక్కువ నీరు నిలువ ఉండేలా తగు పనులు సంభందిత అధికారుల చే పూర్తి చేయించాలని,చెరువులలో మరియు కుంటలలో పూడిక తీసివేత కార్యక్రమము చేపట్టుట (ఎఫ్ సి ఎస్) సంఘాల భాగస్వామ్యం తో నిభందనల ప్రకారము డెసిల్ట్ పూడిక తీత పనులు చేయించాలని మహబూబ్ నగర్ జిల్లా ముదీరాజ్ మహాసభ అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షడు పసుల శ్రీనివాస్ ముదిరాజ్ ,జిల్లా యువత అధ్యక్షుడు ఏ గంగాధర్,పట్టణ అధ్యక్షుడు తిమ్మాపురం నరసింహులు ముదిరాజ్ కృష్ణ ముదిరాజ్ లు ప్రజావాణిలో వినతి పత్రం జాయింట్ కలెక్టర్ కు అందజేశారు.మండలాల పునర్వభజన /గ్రామాల విభజన తర్వాత రెవిన్యూ రికార్డులలో కుంటలు విభజన రికార్డులలో నమోదు కానందున, రెండు గ్రామాల మధ్య విభేదాలు వచ్చి ఘర్షణ వాతావరణము నెలకొంటున్నదని మహబూబ్ నగర్ మండలము లోని చౌదర్పల్లి గ్రామము లోని కుంటలు రెవిన్యూ రికార్డు లో ఇంకా ధర్మాపూర్ అని ఉన్నందున ధర్మాపూర్ మరియు చౌదర్ పల్లి గ్రామ మత్స్య కారుల మధ్యలో ఘర్షణ వాతావరణము ఉందని రెండు వేర్వేరు గ్రామా పంచాయితీలు చౌదర్ పల్లి గ్రామము లోని కుంటలు చౌదర్పల్లి గ్రామానికి ఉండేలా రెవిన్యూ రికార్డు లో తగు మార్పులు చేయలని. మిగత గ్రామాల లలో కూడా పునర్వభజన వాళ్ళ ఏర్పళ్ల గ్రామ పంచాయతి ల పరిధి లోని కుంటల ను ఏ గ్రామం లో ఉన్న కుంటలు ఆ గ్రామ పరిది లోనే పొందు పంచి రెవిన్యూ రికార్డులలో తగు మార్పులు చేయాలని విన్నవించారు. 5 సంవత్సరాలు కాల పరిమితి పూర్తైన బి ఎఫ్ సి ఎస్/ఎఫ్ సి ఎస్ సంఘాలకు కో–ఆపరేటివ్ సొసైటీనిభందనల ప్రకారము ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని ఆసక్తి గల నిరుద్యోగ యువత కు చేపలు అమ్ముటకు సబ్సిడీ పై మొబైల్ వాహనముల ను సరఫరా చేయలని ఆసక్తి గల యువత కు చేపల మార్కెటింగ్ కోసం వర్కింగ్ క్యాపిటల్ పెట్టుబడి రుణాలను ఇవ్వాలని ఆసక్తి గల మత్స్యకార యువత కు విలువ వంచే ఉత్పత్తుల తయారీ కై శిక్షణ ఇవ్వాలని 8. మండల మరియు మునిసిపల్ కేంద్రములలో చేపలు అమ్ముటకు తగు స్థలము కేటాయించాలని కోరారు.

## ఉపాధి హామీ కూలీలకు 4 నెలలు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**- రోజూ కూలీ 600/- రూపాయలు ఇవ్వాలి**

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. బాలస్వామి**




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** గత నాలుగు నెలలుగా ఉపాధి కూలీలకు బిల్లు లు చెల్లించడం లేదని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఉపాధి కూలీలకు రోజు కూలి 600/– రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాగర్ కర్నూల్ ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. బాలస్వామి మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో గత 20 రోజులు నుండి ఉపాధి కూలీల సమస్యలపై సర్వే నిర్వహించామన్నారు ఉపాధి కూలీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రభుత్వం సంవత్సరానికి ఒకేసారి 12వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు. రెండున్నర లక్షల కోట్ల అవసరం కాగా కేవలం 86 వేల కోట్లు కేటాయించి పేదలకు అన్యాయం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సంవత్సరానికి 200 రోజులు పని కల్పిస్తూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకు 600 రూపాయలు కూలీ డబ్బులు ఇవ్వాలని డిమాండు చేశారు. ఉపాధి పనిచేస్తున్న ప్రదేశాలలో మంచినీళ్లు మెడికల్ కిట్టు, టెంటు, అదేవిధంగా ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన అన్నారు. కొత్తగా జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే జాబ్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఉపాధి పని చేసే ప్రదేశం దూరంగా ఉంటే రావాణా సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఉపాధి కూలీలను సమీకరించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కోటేశ్వర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజ్జపాగ సుభాష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసు, డివైఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి ఎన్ మధు, సురేష్ ఉపాధి కూలీలు బంగారమ్మ అలివేల పార్వతమ్మ బాలమణి రాములమ్మ బారుసావులు కురుమయ్య బాలకిష్ణయ్య రాములు బాలయ్య పర్వతాలు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల గురించి ఆలోచించాలి - పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు సి కృష్ణయ్య



**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు మంగళవారం రోజున, ఇంటర్మీడియట్ బోర్డ్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం కలిపి 9.96 లక్షల మంది విద్యార్థుల ఫలితాలను ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య, అధికారులు విడుదల చేయుచున్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మరియు విద్యార్థులు, ఆత్రుతతో ఆందోళనతో ఉండే అవకాశం ఉంటుంది.ఏ పరీక్షలోనైనా తమ పిల్లలకు మంచి మార్కులు వస్తే తల్లిదండ్రుల కంటే సంతోషించే వారు ఎవరూ ఉండరు. మీ పిల్లలకు మంచి మార్కులు తెచ్చుకుంటే చాలా సంతోషం.కానీ ఒకవేళ మంచి మార్కులు తెచ్చుకోకపోతే, తక్కువ మార్కెట్ తెచ్చుకున్న, వాళ్ళ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయకండి. పర్లేదు మళ్లీ పరీక్ష రాసుకోవచ్చులే అంటూ అన్నయించండి మీ పిల్లల్ని. మార్కులు తక్కువ వస్తేనో, లేక ఫెయిలైతే కొంతమంది పిల్లలు దిగులు పడటం, డిప్రెషన్లోకి పోవటం, లేని పోనీ ఆలోచనలు చేయడం జరుగుతుంటది. ఇలాంటి సమయంలో తల్లిదండ్రులుగా మీరు ధైర్యం ఇచ్చి తోడ్పాటు అందించవలసిన అవసరం ఎంతైనా ఉంటది. ఈ సమయంలో తల్లిదండ్రులుగా మీరందరూ ఆలోచించాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి. అవి. ఈ ప్రపంచంలో కేవలం డాక్టర్లు ఇంజనీర్లు మాత్రమే, గౌరవంగా, సంతోషంగా ఉంటారనే మైండ్ సెట్ ని తల్లిదండ్రులుగా మీరు మార్చుకోండి. పిల్లలకు వచ్చిన మార్కులను కాకుండా పిల్లలను ప్రేమించండి. ఆ ప్రేమే వారి భవిష్యత్తు నిర్మాణం అవుతుంది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మా వంతు ప్రయత్నం మేము చేస్తామని ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు సి కృష్ణయ్య తెలియజేశారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బాదితుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బాదితుల నుండి వచ్చిన 13 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను ఏలాంటి ఆలస్యం లేకుండా తక్షణ పరిష్కారం అయ్యే విధంగా కృషి చెయ్యాలని సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతిసోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై.మొగిలయ్య పాల్గొన్నారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబందించి –06 అదనపు కట్నం కోసం వేదింపులకు సంబందించి –01 గొడవకు సంబంధించి –03 ఆస్తి పంపకాల వివాదాలకు సంబంధించి –01 ఇతర అంశాలకు సంబంధించి –02 పిర్యాదులు రావడం జరిగింది.

# వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రీడాకారుల సంఘం అధ్యక్షులు ఎన్.పీ వెంకటేష్



**పాలమూరు మేజర్ న్యూస్:** వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా క్రీడాకారుల సంఘం అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన కరాటే శిక్షణ శిబిరం బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. మాట్లాడుతూ వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకో వాలని కోరారు. హనుమాన్ కరాటే యోగ అసోసియేషన్ వ్యవస్థాపకుడు కోటకదిర వెంకటేష్ ఆధ్వర్యంలోనెల 30వ తేదీ నుంచి జూన్11వరకు జిల్లా కేంద్రంలోని మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ తో మానసికంగా ఎదగవచ్చున్నారు. మంచి ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం చేయాలని, కరాటే మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేయాలని కోరారు. వేసవి కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్న సీనియర్ మాస్టర్ కె. వెంకటేష్ ను అభినందించారు. కరాటే మాస్టర్ వెంకటేష్ మాట్లా డుతూ 45 రోజుల పాటు వేసవి కరాటే శిక్షణ శిబిరం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కోట కదిరే నరసింహులు, హరి, మహేందర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న వి.వేణుగోపాల్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన మన సేవా సమితి అధ్యక్షులు వి.వేణుగోపాల్ కు ఆలూరి కల్చరల్ %ఁ% సోషల్ ఆర్గనైజేషన్, ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సోమవారం హైదరాబాద్ రాష్ట్ర సిఎస్ సీ కోర్టు సీనియర్ సూపరింటిండెంట్, సామాజిక నాయకులు పివిపి అంజనీకుమారికి, డాక్టర్ ఆశన్ బ్రహ్మ శంకర్ నారాయణ, రివర్స్ రీడ్ గురుస్వామి, రిటైర్డ్ పోలీస్ అధికారి ప్రేమారెడ్డి, ఆర్చిత, ఆలూరి విల్సన్, ఇందిర, విశ్వేశ్వరరావులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వి.వేణుగోపాల్ మాట్లాడుతూ తాము చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సన్మానంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆలూలమరి విల్సన్, ఇందిర, డాక్టర్ చంద్రమౌళి, జ్యోతి, గూణ రాధా, వెంకటలక్ష్మి, బుక్కపట్నం రమాదేవి, డాక్టరేట్ గ్రహితలు ప్రమిళమాధూరి, గోపయ్య, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, నాగసాయిసంపత్, వరలక్ష్మి, ఉషారాణి, అమిత, చౌహన్, ధరణి, లావణ్య పటేల్, బ్రహ్మణి, రాజేష్, తదితరులు ఉన్నారు.

# జామియా మసీద్ లెక్కలు తేల్చండి. మసీదు అభివృద్ధికి కృషి చేయండి



**దేవరకద్ర, మేజర్ న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలోని జామియా మసీదు కు వచ్చే ఆదాయాన్ని మసీదు అధ్యక్షులు అంజాద్ అలీ, క్యాషియర్ కార్యదర్శి ఫారూఖ్ అలీ చూపించాలని దేవరకద్ర జామియా మసీద్ ముస్లిం సోదరులు కోరారు. సోమవారం దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మసీదుకు సంబంధించిన మజీద్ షెటర్ల అద్దె పది సంవత్సరాల నుంచి వచ్చే ఆదాయం దాదాపు 80,90, లక్షలకు గాను, మసీద్ కమిటీ వారు 21,90,000 వేల రూపాయలు మాత్రమే లెక్క చూపడం జరిగిందని అన్నారు. మసీదుకు సంబంధించిన మిగతా ఆదాయాన్ని చూపించి మసీదు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా పాత మజీద్ కమిటి ను రద్దుచేసి కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని గ్రామ పెద్దలు ఎంఏ పాషా, ఎండి హస్నుద్దిన్, ఎండి సిరాజ్, కోరారు. ఈ కార్యక్రమంలో హసీనుద్దీన్, పాషా, ఇమ్రాన్, ఇక్బాల్, సిరాజ్, ఫయాజ్ ,రియాజ్, జమాల్, సలీం, మునీర్, అజ్జు, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ అడిషనల్ కలెక్టర్





**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో ఎంకే గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం తెలంగాణ భూభారతి( భూమి హక్కుల చట్టం)2025 ప్రకారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ భూభారతి భూమి హక్కుల చట్టంపై జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామాన్యులకు గత ప్రభుత్వంలో ధరణి హక్కు చట్టంపై రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ భూభారతి అవగాహన భూమి హక్కుల చట్టంలో అసైన్మెంట్ ల్యాండ్లు, పోరంబోకు భూములకు, భూభారతి చట్టం ప్రకారం న్యాయం జరుగుతుందని,గత ప్రభుత్వంలో ధరణిపై ఏ అధికారికి దగ్గరికి వెళ్లిన న్యాయం జరిగే పరిస్థితి లేదు ఈ ప్రభుత్వంలో ఈ భూమి హక్కు చట్టంపై1. ఎమ్మార్వో కి మొదటి విడతలో దరఖాస్తు చేసుకోవచ్చు. 2. ఆర్డిఓ కి దరఖాస్తు చేసుకోవచ్చు. 3. జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు చేసుకోవచ్చునని,4. సిసిఎల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, తెలంగాణ భూభారతి చట్టంపై ఎన్ని రకాలుగా భూ సమస్యలు పరిష్కారం కావడం జరుగుతుందని,భూభారతి చట్టంపై ఇన్ని రకాలుగా రైతులకు మేలు జరుగుతుందని జాయింట్ కలెక్టర్ రైతులకు వివరించారు. ఈపథకం ప్రవేశపెట్టిన భూభారతి భూమి హక్కుల చట్టంపై(2025) రైతులు, సామాన్యులు ప్రజలు, తెలంగాణముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ అధికారి పి.అమరేందర్ గారు, ఆర్డీవో కే.మాధవి, స్థానిక ఎమ్మార్వో శైలేంద్ర కుమార్, మండల పార్టీ అధ్యక్షులు హరినారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డాక్టర్ వెంకటయ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు, బాల్ లింగం గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రామవత్ సంతోష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్ , మాజీ కోఆప్షన్ నెంబర్ రహీం , సింగల్ విండో డైరెక్టర్ రాజారాం గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెవెన్యూ అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కోసం రైతుల ఎదురుచూపులు

**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం లోని 25 గ్రామాల రైతులు భూగర్భ జల బోర్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతాంగానికి కంటిమీద కునుకు లేకుండా పోసే కొద్దిపాటి నీరును మడిమడికి మళ్లించి, ఆరుగాలం ఎండలో కష్టపడి పంట ఎండిపోకుండా కాపాడుకొని, పంట పండిస్తే, ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెబుతున్నప్పటికీ అది సరైన సమయంలో క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. సరైన సమయంలో పంట చేతికి వచ్చాక ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత కూడా ఐకెపి గానీ, సొసైటీగానీ ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పండించిన ధాన్యాన్ని, ప్రైవేట్ దళారులకు అమ్ముకుంటున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల్లో వరి కోతలు జరుగుతున్నాయి. వరి కోతలు అయిపోవడానికి వస్తున్న తరుణంలో ధాన్యం ఆరబెట్టిన రైతులు, కల్లాల వద్ద ఎక్కడ జాగా దొరికితే అక్కడ వరి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే కొనుగోలు కేంద్రాలలో వారి యొక్క ధాన్యాన్ని విక్రయించడానికి వేలాదిమంది రైతులు సిద్ధంగా ఉన్నారు. గ్రామాలలో రైతులందరూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి వడ్లను తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. ఎవరైనా రైతులు అధికారులకు ఫోన్ చేసి అడిగిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కోసం పైనుంచి తమకు ఆదేశాలు రాలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎన్ని రోజులు అంటే ధాన్యపు రాశులు పోసుకొని, కొనుగోళ్ళ కోసం ఎదురు చూడాలని అన్నదాతల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సి ఓ కిరణ్ వివరణ కోరగా: ప్రభుత్వం నుంచి గని బ్యాగులు రాలేదని అందుకే మండలంలో కేంద్రాలను ఏర్పాటు చేయలేకపోయామని ఆయన తెలిపారు. నేడు మల్దకల్‌లో సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదిక దగ్గర వడ్లు కొనుగోలు కేంద్రము ను ఏర్పాటు చేస్తున్నామని సిఓ కిరణ్ తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3న మెగా జాబ్ మేళా : డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ రోడ్డులో ఉన్న ఎస్.ఆర్.గార్డెన్స్ లో మే 3వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో చదువులు పూర్తి చేసి ఉద్యోగాలు, ఉపాధి లేక అనేక మంది యువతీ యువకులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకుని వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 25 ప్రముఖ ఎం.ఎన్.సీ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. జిల్లాలో ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, హనుమంతు, వై.సంతోష్, శివరాజ్, ఎం.సంతోష్, నరేష్ గౌడ్, ప్రవీణ్, విజయ్, రాజు తదితరులు ఉన్నారు.

# అంబేడ్కర్‌ను అవమానించింది కాంగ్రెస్, అభిమానిస్తున్నది బిజెపి

## - రాష్ట్ర ఎస్సీ మొర్చా ఇంఛార్జి మాజీ ఎంపి మునిస్వామి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేడ్కర్ ను కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి అడుగడుగునా అవమానించిందని కానీ బిజెపి అంబేడ్కర్ ను అభిమానించి ఆరాది స్తున్నదని ఎస్సీమోర్చా ఇంఛార్జి మాజీ ఎంపి మునిశ్వామి,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.అంబేడ్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా సోమవారం నారాయణపేటలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు ముఖ్యఅతితులుగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగాన్నీ అంబేడ్కర్ ఆశయాలను నేర వెరుస్తున్నది కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వమేనని అన్నారు.నెహ్రూ కు అంబేడ్కర్ ను రాజ్యాంగ కమిటీలో నియమించడానికి సైతం ఇష్టం లేదనీ గుర్తు చేశారు.అంతేకాకుండా రెండుసార్లు అంబేడ్కర్ పై పనిమనిషిని పోటీ చేయించి ఓడ గొట్టారని అన్నారు.60 ఏళ్ల పాలనలో అంబేడ్కర్ కు భారత రత్న ఇవ్వకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.108 సార్లు రాజ్యాంగాకి సవరణలు తీసుకువచ్చి ఎమర్జెన్సీ,రాష్ట్ర పతి పాలనకు ఉపయోగించుకుంది అని విమర్శించారు.కానీ బిజెపి ప్రజల శ్రేయస్సు కోసం కొన్న సవరణలు మాత్రమే చేసిందనీఅన్నారు.రాజ్యాంగాన్ని పరిరక్షి స్తున్నది బిజెపి మాత్రమే అన్నారు.చంకలో రాహుల్ గాందీ రాజ్యాంగాన్ని పెట్టు కుని రాజ్యాంగానికి తూట్లుపొడుస్తున్నారనీమండిపడ్డారు.ఎస్సిలు ప్రజలకు మరింత చేరువై రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపిని అధికారం లోకి తీసుకురా వాలని పిలు పునిచ్చారు. అన్నారు.కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారుల కు నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూడాలని అన్నా రు.ప్రతి గ్రామంలోని ఎస్సీ వాడల్లో పార్టి ముఖ్యనా యకులు, బూత్ కమిటీల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టి పరిష్ఠ తకు కావలసిన అంశాలను చర్చించాలని అన్నారుఈ కార్యక్రమంలో నాయకులు బి.కొండయ్య,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పి బాషా, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్. విజయ్ కుమార్ ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ,,నర్సన్ గౌడ్ ,జిల్లా బిజెపి కార్యదర్శి సుజాత,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ ,మండల అధ్యక్షులు జ్యోతి సాయిబన్న,జిల్లా పార్టీ నాయకులు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొ న్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి

## - ముఖ్యమంత్రి కార్యదర్శి కే.మాణిక రాజ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యదర్శి కె. మాణిక రాజ్ సూచించారు. సోమవారం నారాయణపేట పర్యటన కు వచ్చిన ముఖ్యమంత్రి కార్యదర్శికి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్‌గా%శీ%గ్వర్, బేన్ షాలోమ్ పుష్ప గుచ్చాలిచ్చి స్వాగతం పలికారు. కలెక్టర్ ఛాంబర్ లో ముఖ్యమంత్రి కార్యదర్శి భూ భారతి పోర్టల్, తాగునీటి సమస్యపై కలెక్టర్, అదనపు కలెక్టర్ల తో సమీక్ష జరిపారు. భూ భారతి పోర్టల్ అమలు కోసం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మద్దూరు మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులు, సదస్సులో రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల గురించి జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పైలెట్ మండలంలో రైతులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన సమస్యల ను పోర్టల్‌లో నమోదు చేసి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

# ఈనెల 24న భూ భారతి పై అవగాహన సదస్సు : తహసిల్దార్ షాహిదా బేగం



**మల్దకల్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం పై జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ షాహిదా బేగం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఈనెల 24న ఎస్. ఎల్. వి గార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర ఉదయం 10 గంటలకు భూభారతి పోర్టల్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 17 నుండి 29 వరకు మండలాల వారీగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. భూ భారత్ పోర్టల్ వివాదాల పరిష్కారానికి సరళతరం చేయడానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. రైతులను రైతు సంఘాలను స్వచ్ఛంద సంస్థలను ప్రజాప్రతినిధులను మొదలైన వారిని భాగస్వాములను చేయాలనే ఆలోచనతో ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# రేవల్లి నూతన ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు




**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి పోలీస్ స్టేషన్‌కు ఇటీవలే బదిలీపై వచ్చిన వి.రజిత ఈ నెల 16న బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ ఐ రాము వనపర్తి జిల్లా ఎస్.పి ఆఫీస్ బదిలీపై వెళ్లారు. కొత్తగా వచ్చిన ఎస్ఐ రజితను బి.ఆర్.ఎస్ బండరావిపాకుల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఎస్ఐకి పూల మొక్క అందజేసి, శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జలగం నారాయణ, మిద్దె శ్రీరాములు, నరసింహ్మ, శివ, సురేష్, శివయ్య ఉన్నారు.

# 23, 24వ తేదీన జరిగే మోడల్ నీట్ పరీక్షను విజయవంతం చేయండి

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** దేశ వ్యాప్తంగా మే 4వ తేదీన జరుగుతున్న నీట్ పరీక్షలు రాయడానికి విద్యార్థులు భయభ్రాంతులకు గురి కాకుండా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో మోడల్ నీట్ పరీక్ష ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 23 వ తేదీన మధ్యాహ్నం 2:00 నుంచి 5:00 వరకు 24వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 12:00 వరకు నిర్వహిస్తున్నామని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ప్రశాంత్, భరత్ సోమవారం ఓ ప్రకటనలో అన్నారు.వారు మాట్లాడుతూ, ఈ పరీక్ష పేపర్ ఐఐటీ చుక్క రామయ్య సంస్థ నుండి పేపర్ తయారు చేయించి విద్యార్థులకు పరీక్ష పెట్టడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులు డైరెక్ట్ పరీక్షలు రాయడానికి ఇబ్బంది పడకుండా ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. నీటు పరీక్ష రాసిన విద్యార్థులు ఈ మోడల్ పరీక్షను ఉపయోగించుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకోసం : భరత్ కార్యదర్శి 97059 85813, ప్రశాంత్ అధ్యక్షుడు 9948241926, నందు టౌన్ కార్యదర్శి 81432 01326 లకు సంప్రదించాలన్నారు.

# వక్ఫ్ బోర్డ్ చట్టానికి వ్యతిరేకంగా మైనార్టీ సోదరులు నిర్వహిస్తున్న ర్యాలీకి సంపూర్ణ మద్దతు : ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని మైనార్టీ సోదరులు కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు వ్యవస్థకు వ్యతిరేకంగా చట్టం చేయడంతో మైనార్టీ సోదరులు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తమ సంపూర్ణ మద్దతు తెలిపి మైనార్టీ సోదరులతో కలిసి ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం మతాల మధ్య చిచ్చుపెట్టి విభజించు పాలించు అనేవిధనాన్ని అవలంబిస్తోందని వక్ఫ్ బోర్డ్ కు సంబంధించిన చట్టాన్ని ముస్లిం సోదరులకు వ్యతిరేకంగా చేయడం హక్కులను కలరాయడమే అని చట్టానికి సంబందించి దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) కూడా వక్ఫ్ బోర్డ్ చట్టానికి సంబంధించిన విషయంపై అభ్యంతరం వ్యక్త పరచడం జరిగిందని న్యాయస్థానం చట్టాన్ని సమీక్షించి అందులో తప్పులను సవరించాలని తీర్పు ఇవ్వడం జరిగింది కాబట్టి కేంద్ర ప్రభుత్వం మైనార్టీల పైన వివక్షను చూపే విధానాన్ని మార్చుకోవాలి. భారతదేశంలో హిందూ ముస్లింలు సోదర భావంతో కలిసిమెలిసి జీవించడం జరుగుతుంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముస్లింల పైన అనుచిత చట్టాలు చేస్తూ వారిని ఇబ్బందులకు గురించేయడం సరైనది కాదని వక్ఫ్ బోర్డ్‌కు సంబంధించిన ప్రతి విషయాన్నీ న్యాయబద్ధంగా చేయాలనీ కోరారు. దేశంలోని ప్రతి పౌరుణ్ణి సమానంగా చూడాలని లేదంటే ప్రపంచం చూపు భారత దేశం వైపు చూసేలా చేసి ప్రపంచంలో ఉన్నత స్థానంలో నిలిపిన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం లాంటి భరతరత్నాలను దేశం కోల్పోతుందని తెలిపారు. నా సంపూర్ణ మద్దతు మైనార్టీ సోదరులకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ సర్పంచ్ మాజీద్, నాయకులు షకుర్, గోవిందు, సుదర్శన్, రిజ్వాన్, కురుమన్న,ధర్మ నాయుడు, సీసాల షాషా, మోబిన్, అన్వర్ గువ్వల గోపాల్, రాజు, మొయినుద్దీన్ షాషా, మైనార్టీ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

## - జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్‌న్యూస్:** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసహంరించుకోవాలని గద్వాల పట్టణంలో వక్ఫ్ బోర్డు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి జెండాలతో నిరసన శాంతియుత ర్యాలీ చేపట్టారు. ధరూర్ మెట్ లోని దర్గా నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలి కొనసాగిన ముస్లింలు చేపట్టిన ఈ ర్యాలీకి జెడ్పీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్‌కేశవ్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి మద్దతు పలికారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లుకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముస్లింల పక్షన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ సరితా తిరుపతయ్య అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చెందిన ఆస్తులను దోచుకునేందుకు కొత్త చట్టాలను తీసుకువచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనిని యావత్ జాతిపై దాడిగా గుర్తించి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రశాంతమైన దేశంలో మతం పేరిట విభజన రాజకీయాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు భిన్నత్వంలో ఏకత్వం అంటూ అందరూ బాగుండాలని ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తమ స్వార్థ రాజకీయాల కోసం బిజెపి పార్టీ కేంద్రంలో నల్ల చట్టాలను తెచ్చి రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నారని వక్ఫ్ సువర్ణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఇషాక్,అడ్వకేట్ షఫీవుల్లా,గట్టు గౌస్, మాబాషా, మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్,కోటేష్, మహేష్, జనార్థన్ రెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,డి.ఆర్.శ్రీధర్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పాతపాలెం ఆనంద్ గౌడ్, సమివుల్లా,కౌసర్ బేగ్,వెంకట్రాములు, రహీం,కుమ్మరి నారాయణ, ఇక్బాల్,బిల్డర్ రామకృష్ణ,జమిల్, తదితరులు ఉన్నారు.

# ఈనెల 25 నుండి 27 వరకు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి 27 వరకు ఊట్కూరు మండలం, బిజ్వార్ గ్రామంలోని శ్రీ ఆదిత్య పరాశ్రి స్వామీజీ ఆశ్రమం, శ్రీ అంబాత్రాయ క్షేత్రంలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలను బాలబాలికలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలను బాల బాలికలకు మక్తల్ నియోజకవర్గంలో మారుమూల గ్రామీణ ప్రాంతమైన బిజ్వార్ లో నిర్వహించడం చాలా సంతోషమని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, రమేష్ కుమారులును అభినందిస్తూ, ఈ పోటీలను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలం మాట్లాడుతూ...600 మంది క్రీడాకారులకు మూడు రోజులపాటు భోజన వసతి శ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామీజీ కల్పిస్తున్నట్లు, ఈ రాష్ట్ర స్థాయి క్రీడలలో క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన బాలబాలికలను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి, మే 9 నుండి 11 వరకు చెన్నైలో జరుగు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పంపుతామని బి.గోపాలం తెలిపారు. రాష్ట్రం లోని 33 జిల్లాల షూటింగ్ బాల్ క్రీడాకారులు ఈ రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటున్నారని జిల్లా కార్యదర్శి పిఈటి రమేష్ కుమార్ తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడలను ఈ నెల 25న ఉదయం 10 గంటలకు బిజ్వార్ గ్రామంలో, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ప్రారంభిస్తారని అధ్యక్షుడు సత్య ఆంజనేయులు తెలిపారు. ఈనెల 24న సాయంత్రం 5 గంటలలోపు జిల్లాల జట్లు కార్యదర్శి రమేష్ కుమార్ కు రిపోర్ట్ చేయాలని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్, జిల్లా సైక్లింగ్ అధ్యక్షుడు తాన్ సింగ్ ,పిఈటి లు విష్ణువర్ధన్, నీలి రఘు, బిజ్వార్ పిఈటి రాకేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలో గ్రామాలలో అంతర్గత రోడ్లకు మహర్దశ

## - మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామాలలో, పట్టణాలలో మౌలిక వసతులను కల్పించి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్టడం కడుతున్నదని కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అంతర్గత రోడ్లకు మహర్దశ వచ్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో 25 లక్షల వ్యయంతో సిసి రోడ్డు,3 లక్షలతో పాఠశాల అభివృద్ధి పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల వాసి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ నేతృత్వంలో అచ్చంపేట నియోజకవర్గ ప్రతి గ్రామం సర్వతో ముఖాభివృద్ధి చెందుతూ పల్లెలు ప్రగతి పతంలో సాగుతున్నాయని అన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ ప్రజా పాలనలో సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ సమర్థవంతమైన పాలనలో రాష్ట్రం పురోభివృద్ధి చెందుతున్నదని అన్నారు. మెరుగైన రవాణా సౌకర్యాన్ని మారుమూల గ్రామాలు, తండాలలో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీ పీ నారాయణ గౌడ్ నియోజకవర్గ గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకర్ రాథోడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ,బారీ, బాలాజీ, హరితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు..

### - పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు.

### - డీఎస్పీ ఎన్ లింగయ్య.



**కోస్గి మేజర్ న్యూస్:** జిల్లాలో డ్రగ్స్,గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని నారాయణపేట డిఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. సోమవారం కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానిత ప్రదేశాలు, పంట పొలాలు,పాన్ షాప్ లలో తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ లింగయ్య తెలిపారు.యువత డ్రగ్స్,గంజాయి,మత్తు పదార్థాల పట్ల దూరంగా ఉండాలని,మత్తుకు బానిసలు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ఆంజనేయులు, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### - బి.ఆర్.ఎస్.పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో ఆకస్మికంగా వస్తున్న ఈదురు గాలులు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని మాజీ శాసన సభ్యులు జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి సోమవారం రోజు ఓ ప్రకటనలో ప్రజలు జాగ్రతగా ఉండాలని సూచించారు వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను అన్నారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోకుండా ఉండాలని కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదని కోరారు. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలని ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు “డిష్ “ కనెక్షన్ తీసివేయాలని వర్షం పడుతూన్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదని ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి దృష్టికి తీసుకెల్లాలి. ప్రతి కరెంటు వస్తువు కు “ఎర్త్ “ తప్పనిసరిగా గా ఉండేలా చూసుకోవాలి తెలియజేశారు.

## కామ్రేడ్ చింతలయ్య ఆశయాలను కొనసాగించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన కామ్రేడ్ చింతలయ్య ఆశయాలను కొనసాగించాలని సిపిఐ (ఎమ్. ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు సి. రాజు, మండల కార్యదర్శి కె. రాజన్న లు పిలుపునిచ్చారు. సోమవారం అమరచింత మునిసిపాలిటీలోని భగత్ సింగ్ విగ్రహం సమీపంలో ఉన్న కామ్రేడ్ చింతలయ్య స్తూపం దగ్గర సిపిఐ (ఎం. ఎల్) పార్టీ ఆధ్వర్యంలో 6 వ వర్ధంతిని జరుపుకున్నారు. రాజు, రాజన్న లు స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి కార్మికుల హక్కులను సాధించేటట్లు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. గత 40 సంవత్సరాలపాటు కమ్యూనిస్టు పార్టీలో ఉండి ప్రజా సమస్యలపై, కార్మికులు, రైతు కూలీల సమస్యల కోసం అనునిత్యం పరితపించి చివరి శ్వాస వరకు ప్రజల కోసం పనిచేసిన కామ్రేడ్ చింతలయ్య గొప్ప వ్యక్తి అని కొనియాడారు. పోలీస్ నిర్బంధాలను విధించిన ఏ మాత్రం భయపడకుండా ప్రజా సమస్యలపై ఉద్యమించిన వ్యక్తి అని కొనియాడారు. కామ్రేడ్ చింతలయ్య యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం. ఎల్). మాస్ లైన్ పార్టీ నాయకులు నరేందర్, సత్యనారాయణ, విజయ్, జగదీష్, అరుణ్, క్రాంతి, సూరి, లక్ష్మి, కురుమక్క తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి జాతరను విజయవంతం చేద్దాం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ఈనెల 26 నా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ తెలిపారు. ఈ జాతరకు సంబంధించిన వాల్ పేపర్ ను మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు రాజ్యాధికారం బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. జనాభాలో నూటికి 90% ఉన్న బహుజన కులాలు అన్ని ఏకమై రాజ్యాధికార లక్ష్యం కొరకు పోరాడాలని అన్నారు. రాజ్యాధికార ఆకాంక్ష, మరియు ఎన్నికల ఎజెండా,జెండా లేని ఎన్ని కుల సంఘాలైన, ఉద్యమ సంఘాలైన వ్యర్థమని అన్నారు. మహనీయులు కలలుగన్న బహుజనుల రాజ్యాధికారం బీఎస్పీ తోనే సాధ్యమని అందుకుగాను సబ్బండ కులాల ఏకమై రాజ్యాధికార సాధన కొరకు ప్రయనించాలని మాట్లాడారు. మహనీయుల ఆశయం వారి ఆకాంక్షాలు తెలిపేందుకు ఈనెల 26వ తారీఖున జడ్పీ మైదానంలో మహనీయుల జాతర సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న , రాష్ట్ర %జుజ% మెంబర్ బండి పృథ్వీరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, మండల అధ్యక్షులు పానుగంటి రాంచందర్, %దీఎఖీ% జిల్లా అధ్యక్షులు వట్టేపు వెంకటేష్, లేట్ల శ్రీహరి, గడ్డం వెంకట్ శ్రీనివాసులు, మల్లేష్, రమేష్,లు పాల్గొన్నారు.

# మహనీయుల జీవిత చరిత్రను అధ్యయనం చేయాలి

### - ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** సోమవారం పాలమూరు యూనివర్సిటీలో ఎస్సీఎస్టీ సెల్, బీసీ సెల్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వేడుక నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్‌హాజరై, మాట్లాడుతూ ,ఈ రోజు మనం ఒక గొప్ప మహనీయుని జయంతులను జరుపుకుంటు న్నామని, వారి జీవితం, ఆచరణ, సేవలు, దేశం కోసం చేసిన త్యాగాలు మనందరికీ ప్రేరణగా నిలిచాయని అన్నారు. ఈ మహనీయుల జీవిత చరిత్ర మనకు ఎన్నో విషయాలు నేర్పుతుందని %-% నిబద్ధత, ధైర్యం, దేశభక్తి, మరియు పరస్పర ప్రేమ. వారు ఎదురైన ప్రతిసారీ దృఢ సంకల్పంతో ముందుకు సాగారని అన్నారు.మనం కూడా వారి బాటను అనుసరించి, మంచి పౌరులుగా ఎదగాలని,వారి వాక్యాలు మనల్ని ఉత్తమ మార్గంలో నడిపించాలని, వారు చెప్పిన సిద్ధాంతాలను మన జీవనశైలిలో అన్వయించుకుంటూ, సమాజానికి ఉపయోగపడే రీతిలో జీవించాలని, వారి జీవిత చరిత్రలను అధ్యయనం చేసి, స్ఫూర్తి పొందాలని అన్నారు. ఈ జయంతిని మనం కేవలం వేడుకగా కాకుండా, ఒక మార్గదర్శిగా చేసుకోవాలి. మనం కూడా ఏదో ఒక రకంగా సమాజానికి తోడ్పడాలని సంకల్పించాలి. పలువురు వక్తలు మహనీయుల ఆశయాలను కొనసాగించటం మన బాధ్యతని, ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పం కలిగి ఉండాలని, వారి స్ఫూర్తిని మనలో నింపుకుని, సమాజానికి సేవ చేయాలనే తపన కలిగి ఉండాలని, మన భవిష్యత్తు నిర్మాణంలో వారు వేసిన పునాదులపై మనం ఒక మానవీయ సమాజాన్ని నిర్మించాలని."నువ్వు చేస్తేనే మార్పు వస్తుంది. నీలో మార్పు వస్తేనే సమాజంలో మార్పు వస్తుంది." ఈ మాటలు మనం గుర్తు పెట్టుకోవాలని,ఒక్కో చిన్న మంచి పనితో, మనం కూడా ఒక మహనీయుడిగా ఎదగవచ్చని, మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చెయ్యాలని అన్నారు. గౌరవ అతిధులు, డి.జానకి, ఐ పై ఎస్ పోలీస్ సూపరింటెండెంట్, మహబూబ్ నగర్, ప్రొఫెసర్ పి.రమేష్ బాబు ,పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్, డా ఎన్ కుమార స్వామి ,ఎస్సీ,ఎస్టీ , సెల్ డైరెక్టర్, డా కే ప్రవీణ ,బీసీ సెల్ డైరెక్టర్ , సిబ్బంది అందరికి, కళాశాలల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి.

- ముస్సిపల్ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి.
- 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి.
- మోడీ తెచ్చిన నూతన నాలుగు లేబర్ కోడ్ కార్మిక చట్టాలను రద్దు చేయాలి.
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో వచ్చే నెల మే 20వ తేదీనజరిగేదేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడిచిపోతున్న కార్మికులకు వరగబెట్టింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తూ ఉన్న చట్టాలను కాలరాయడమే తప్ప మరొకటి కాదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే ఉన్న చట్టాలు అమలు కాక రోజువారి పోరాటాలు చేస్తే పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ కొత్త చట్టాలను తీస్తూ ప్రశ్నించేటటువంటి తత్వం లేకుండా సంఘటితమై ఐక్యంగా పోరాటం చేయడానికి సంఘమే పెట్టుకునే హక్కు లేకుండా చేస్తున్న మోడీని ఈ సమ్మె తో దిమ్మ తిరిగిపోయేలా సమాధానం చెప్పాలని కార్మికులను వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలో ఉండే అసంఘటితరంగా, సంఘటితరంగా కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం చేస్తూ బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరణ చేస్తూ భవిష్యత్ తరానికి బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ లేకుండా చేయడమేనని వారు అన్నారు. కార్మికులకు రెగ్యులర్ చేయాలని,ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని,తోటి ప్రభుత్వ ఉద్యోగులతో సమాన గౌరవమైన వేతనము మర్యాదలు పొందే విధంగా పాలకులు వారి యొక్క పరిపాలన కొనసాగిస్తూ కార్మికులకు చట్టాల రూపంలో మేలు జరిగే విధంగా పాలన కొనసాగించాలి మోడీ కానీ వాటికి విరుద్ధంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వం కొనసాగుతుంది ఇది చాలా దుర్మార్గం దీన్ని తీవ్రంగా ఖండించాలని రాబోయే కాలంలో ఐక్య సంఘటనలు పోరాటాలతో ఈ దేశంలో ఉండే 50 కోట్ల మంది కార్మికులను చైతన్య పరుస్తూ నరేంద్ర మోడీకి సరైన సమాధానం చెప్పే సమయం వస్తది అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్, పట్టణ కార్యదర్శి బి రాములు, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మధు, సురేష్, మున్సిపల్ కార్మికులు సాయిలు, వెంకటయ్య, రమేషు, హరీష్, వెంకటమ్మ, బాలమ్మ, సుభద్రమ్మ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి - అధ్యక్షుడు రాజసింహుడు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని ఆర్టీసీ రిటైర్డ్ ఫోరం అధ్యక్షులు ఏ రాజసింహుడు అన్నారు. టీఎస్ఆర్టీసీలో త్వరలో 3038 పోస్టులకు భర్తీ ప్రక్రియ మొదలు పెడుతున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించి, ఉద్యోగ నియామకాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022 ఏడాది ఏప్రిల్ నుంచి రిటైర్డు అయిన కార్మికులకు రావాల్సిన లివ్ ఎన్కాష్ మెంట్, 2017 పీఆర్సీ కి సంబంధించిన ఏరియర్స్, ప్రతినెలా 10 వ తేది లోపు చెల్లించాల్సిన ఎస్ఆర్బీయస్ డబ్బులను చెల్లించాలన్నారు. ఫోరం ఉపాధ్యక్షులు జిబి పాల్, భగవంతు, ఆర్.నారాయణ లు మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగులకు 10 లోపు చెల్లించాల్సిన ఎస్ఆర్బీయస్ డబ్బులు ఇంతవరకు చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.సర్వీసులో ఉన్న ఉద్యోగుల జీతభత్యాలే ఈ నెల 16 వరకు విడతల వారీగా చెల్లించారని, ఇంకా డిఏ లు, 2021 పీఆర్సీ ఇవ్వాల్సి ఉందన్నారు. పీఎఫ్, సీసీఎస్ లకు చెల్లించాల్సిన బకాయిలను కూడా చెల్లించకుండా నియామకాలను ఎలా చేపడతారని ప్రశ్నించారు. సంస్థ ఆర్థిక సమస్యను పరిష్కరించకుండా, నియమకాలను చేపట్టి జీతాలు ఎలా చెల్లిస్తారో తెలపాలని వారు ప్రశ్నించారు. సమావేశంలో నాగాంజనేయులు, లలితమ్మ, బొక్క నర్సింహులు, మనోహర్, బుచ్చన్న, రియాజోద్దిన్ పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటాము : కలెక్టర్ విజయేందిరా బోయి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం అడ్డాకుల సమీపంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రంలో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ఆమె దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధైర్యం చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హెూటళ్లను తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** జడ్చర్ల పట్టణంలోని తాజ్ ఫుడ్ కోర్టు ఇతర ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మిల్క్ డైరీ యూనిట్స్ ను ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో, వినియోగించే చికెన్ బిర్యానిల యొక్క నాణ్యతలను చెక్ చేయడం జరిగింది.అలాగే శుభ్రత ప్రమాణాలు చట్ట పరం గా ఉన్నాయా లేదా అని తనికి చేయడం జరిగింది..చికెన్ యొక్క నాణ్యత కోసం స్టేట్ ఫుడ్ లాబరేటరి కి పంపించడం జరిగింది...అలాగే డైరీ యూనిట్స్ ను కూడా పాల నాణ్యత కొరకు తనికి చేయడం జరిగింది..వీటిలో లాబ్ రిపోర్ట్ ఆధారంగా కల్తీ నిర్దారణ జరిగితే క్రిమినల్ చర్యలు చట్ట ప్రకారం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలిపారు సోమవారం మండల కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల వద్ద రైతులు సేదా తీరేందుకు నీడ నీరు ఏర్పాట చేయాలని తేమ శాతం వచ్చిన వెంటనే వడ్లను కొనుగోలుచేయాలని కొనుగోలు నిర్వాహకులకు సూచించారు అకాల వర్షాలు భారీనుండి ధాన్యం తడవకుండా టార్ఫిన్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిలక్ రెడ్డి డిపిఎం భాష కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శిలారెడ్డి కోటిరెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న మాజీ ఎంపీపీ ప్రభావతమ్మ ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్ శేఖర్ గోపాల్, రాజు మహిళా సమైక్య సభ్యురాలు వెంకటమ్మ పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణికి రెండు వినతులు వచ్చినట్లు, ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వారి సమస్యలను పరిష్కరించుకొనుటకు,చక్కటి వేదికని, ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఎంపీఓ భద్రూ నాయక్, ఎంఏఓ కృష్ణ కిషోర్, ఏపీఓ జ్యోతి, వివిధ శాఖల ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

# బిజ్వారంలో తెర్చుకోని పశువైద్యశాల



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఉదయం 11 గంటలు దాటిన తాళాలు తెరుచుకోలేదు. దీంతో పశువులకు వైద్యం కోసం వచ్చిన రైతులు వైద్యశాల వద్ద వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో పశువుల వైద్యశాల ఎప్పుడు తీర్చుకుంటాదో ఎప్పుడు మూసి పోతారో డాక్టర్‌లు సమయపాలన పాటించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని పాడి రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ పశు వైద్యశాలలో ఒక డాక్టర్ నిత్యం అందుబాటులో ఉండి రైతుల తీసుకొని వచ్చిన పశువులకు సకాలంలో వైద్యం చేసి ఆదుకోవాలి కానీ ఇక్కడ మాత్రం ఎప్పుడు చూసినా దవఖానకు తాళం వేసి ఉంటుందని రైతులు దిగులు చెందుతున్నారు. పశువులకు ఏదైనా రోగం వచ్చి ఇక్కడికి తీసుకొని వస్తే ఇక్కడ మాత్రం వైద్యం అందక అందని ద్రాక్షగానే మిగులుతుందని బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని అంటున్నారు. బిజ్వారం, మేకల సొంపల్లి, దాసరి పల్లి, గ్రామంలో రైతులు వ్యవసాయంతో పాటు పశువుల పోషణ పై ముందు చూపు లేకపోవడంతో గ్రామాలలో రోజురోజుకు పాడి పరిశ్రమ తగ్గిపోతుందని చెప్పవచ్చు. ఒకవైపు ఎండాకాలంలో పశువులు రోగాలతో మృత్యువాత పడుతుంటే దానికి తోడు పశు వైద్యశాలలో డాక్టర్లు లేకుండా పోతున్నారని దీంతో రైతులకు న్యాయం జరుగుతలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో వైద్యులు ఉండాల్సింది పోయి ఇన్చార్జిలతో కాలం వెళ్లదీస్తున్నారని చెప్పవచ్చు. వారు కూడా ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియకుండా ఉందని దీంతో పశువులకు రోగం వస్తే సరైన సమయంలో వైద్యం అందగా చనిపోతున్నారని రైతులు దిగులు పడుతున్నారు. దీంతో ఉన్నత అధికారులు చొరవ తీసుకొని పశు వైద్యులు ఉండేటట్లు చూడాలని రైతులు కోరుతున్నారు.

## రైతుల నుంచి ప్రతి గింజ కొనుగోలు చేస్తాం - ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి, మేజర్ న్యూస్:** రైతులు పండించిన ప్రతి గింజను కొనగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్ వరి కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే వి. క్రయించుకొని మద్దతు ధరతో పాటు ప్రభుత్వం అందిస్తున్న క్వింటాలుకు రూ.500 బోనస్ లబ్ది పొందాలని సూచించారు. దాన్యం కొనుగోలులో కొ ర్రీలు పెట్టకుండా సేకరించాలని ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ప్రతినిధులను ఆదేశించారు. అనంతరం ఆకాల వర్గాలకు తడిసిన ధాన్యాన్ని, నేలకు ఒరిగిన వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించి ప్రభుత్వం నుంచి పరిహారం అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ బాల్ రాజ్ గౌడ్, ఐకేపీ ఏపీఎం విజయ, సీసీ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కృష్ణయ్య, గోవిందునాయక్, పూల్యానాయక్, పాండు నాయక్, దాసర్ల సైదులు తదితరులు ఉన్నారు.

## రైతులను ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్స్ పట్టించుకోని అధికారులు : పరమేశ్వర ఆచారి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో సోమవారం వనపర్తి మండలం కిష్టగిరి ఐకెపి సెంటర్ , పెద్దగూడెం ఐకెపి సెంటర్, పెద్దగూడెం సింగల్ విండో సెంటర్ లను సందర్శించారు. రైతులు పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి తేమ శాతం వచ్చిన వడ్లను కొనుగోలు కేంద్రాల వారు కాంటాలు చేసిన లారీలకు లోడు చేసి పంపించిన తర్వాత రైస్ మిల్లర్ వారు వడ్లు అన్లోడ్ చేసుకోక తరుగులు తీస్తామని రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఒక బ్యాగు వడ్లకు 40 కేజీల చొప్పున లెక్క ఇస్తున్నారు. వాస్తవంగా కొనుగోలు సెంటర్లలో 41 కేజీ 200 నుండి 300 గ్రాములు కాంట వేస్తున్నారు. రైతులకు మాత్రం 40 కేజీల చొప్పున లెక్క కట్టిస్తున్నారు అదనంగా ఒక కేజీ ?200 గ్రాములు అందులో 600 గ్రాములు గన్ని బ్యాగుతూకం మిగతా 600 నుండి 700 గ్రాముల వరకు లెక్కలేకుండా ఉన్నది. ఇది రైతులకు నష్టం కాదా మొన్న కిష్టగిరి ఐకెపి సెంటర్లో కురుమయ్య అనే రైతు దగ్గర నుండి తీసుకున్న వడ్లను పెబ్బేరు రైస్ మిల్లుకు పంపిస్తే 14 బ్యాగులు కురుమయ్య అనే రైతువి తరుగుతీస్తామని మిగతా రైతులవి కలుపుకొని ఒక లోడుకు 20 బ్యాగులు తరుగు తీస్తామని అన్నారు. అధికారులు స్పందించి ఈ రైతులకు తరుగులు తియకుండా అధికారులు చూడాలని గతంలో 41 కేజీ కాంటా వేసిన చాలా మిల్లులు తరగులు తీయకుండా తీసుకునేవారు .ఇప్పుడు మిల్లర్స్ వారు మాత్రము లారీ లోడులు మిల్లుల్ల దగ్గరికి పోయినా రెండు మూడు రోజులు ఉన్న అన్లోడ్ చేసుకోవడం లేదు అధికారులు స్పందించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రైతులు కురుమయ్య, నరసింహ రాములు, బాలయ్య ,మన్యం, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం కాళీ బిందెలతో నిరసన



**చిన్నచింతకుంట. మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కురుమూర్తి గ్రామంలో 9,10 వార్డు లలో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జుల రాము తెలిపారు సోమవారము మండల పరిధిలోని కురుమూర్తి గ్రామంలో త్రాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా కార్యదర్శి గుజ్జుల రాము మాట్లాడుతూ అధికారులు గత రెండు నెలలుగా నీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నా అధికారులు మాత్రము పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహా రిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నా గ్రామస్తులు నీటి సౌకర్యం కల్పించాలని ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాధు చేసినా పట్టించు కోలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి నీళ్ళు వచ్చే విధంగా చూడాలని అదేవిధంగా గ్రామంలో ఉన్న వాటర్ మ్యాన్, మునిసిపాలిటీ సిబ్బంది కూడ తక్షణమే విధులు నిర్వహించాలని లేని ఎడల ఉద్యోగాలను తొలగించాలని ప్రజల తరపున కోరుతు గ్రామ పంచాయతీ నందు మహిళలతో ధర్నా చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757